

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

28 నవంబర్ 2025 పేజీలు : 08


## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**ఎమ్మెల్సీ పర్వతరెడ్డి - 6వ డివిజన్‌లో సర్వసభ్య సమావేశం**



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

స్థానిక రాంజీనగర్ వైసీపీ సిటీ కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురువారం 6వ డివిజన్ నేతలతో సర్వసభ్య సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ నేతలు, కార్యకర్తలను చంద్రశేఖర్ రెడ్డి పేరుపేరున పరిచయం చేసుకుని మాట్లాడారు. డివిజన్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో ఎలాంటి సమస్య వచ్చినా.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని -మిగతా 2లో

## భావితరాల కోసం.. స్వర్ణాంధ్ర
# విజన్-2047



**కార్యాచరణతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి - అధికారులు శ్రద్ధ చూపాలి**
**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్-2047 భావితరాల భవిష్యత్తు కోసమేనని, కార్యాచరణ ప్రణాళిలకతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, అన్నివర్గాల ప్రజలకు సకల సౌకర్యాలు సమకూరుతాయని, భావితరాలకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని, సమిష్టి కృషితోనే విజన్-2047 ప్రణాళిక అమలు కావాల్సి ఉందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు అయన అధికారులు ఈ విషయమై శ్రద్ధ చూపాలంటూ తరచూ చర్చిస్తూ సమీక్షిస్తున్నారు. స్వర్ణాంధ్ర-2047 ఆత్మకూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, జర్నలిస్టులతో మంత్రి సమీక్షా సమావేశం కూడా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు విజన్ యాక్షన్ ప్లాన్‌లో ఈ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు.

ఈ మేరకు మంత్రి ప్రత్యేక దృష్టి సారించగా రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, విద్యుత్, సాంఘిక సంక్షేమ -మిగతా 2లో

# అమ్మా.. కరుణిస్తావా !



- సైదాపురం డేగపూడి రోడ్డుకు మోక్షం ఉంటుందా..!
- వెంకటగిరి నియోజకవర్గంపై లోకేష్ అన్న దృష్టి పెట్టండి





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

అమ్మ తోడు.. సరిగ్గా 10 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో నడిరోడ్డుపై బావుల్లాగా గుంతలు ఏర్పడి వాహనదారులు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పల్లె పల్లెకు రోడ్లు వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు చెబుతున్నప్పటికీ.. వెంకటగిరి నియోజకవర్గంలో రోడ్లకు మాత్రం మోక్షం లభించేటట్లు లేదు. ఈ ప్రాంత ప్రజలు మాత్రం **'మేము ఏమి చేసుకున్న పాపమో.. ఎప్పుడు చేసుకున్న పాపమో.. మాకు ఇలాంటి రోడ్ల దుస్థితి ఏర్పడింది'** అని పలువురు రైతులు వాపోతున్నారు. అసలు కారణం తెలిస్తే.. నివ్వెరపోవాల్సిన పరిస్థితి ఈ ప్రాంతంలో నెలకొంది. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా చలామణి అవుతున్న సూపర్ ఎమ్మెల్యే అమ్మ కరుణ లేనిదే రోడ్లకు కానీ, కార్యకర్తలకు కానీ మోక్షం లభించదని పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో అడుగు పెట్టాలన్నా.. రోడ్డు వేయాలన్నా.. రోడ్డుపై మట్టి వేయాలన్నా.. అమ్మ కరుణ ఉండాల్సిందే. వెంకటగిరి నియోజవర్గ ఎమ్మెల్యే సైతం ఏమి చేయలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. సైదాపురం నుంచి పొదలకూరు వైపు వెళ్లే డేగపూడి రోడ్డు నిత్యం రైతుల రాకపోకలతో ఎంతో రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతంలో ముఖ్యంగా నిమ్మ రైతులు ఎక్కువ కలిగిన ప్రాంతంగా ఉన్నారు. సైదాపురం మండలంలో ఉన్న ఈ ప్రాంతం సైదాపురం నుంచి దేకపూడి వరకు ఉన్న రోడ్డు -మిగతా 2లో


# ఘనంగా అరవిత్తూర్ విశ్వనాథ శ్రౌతుల 105వ జయంతి






**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం స్థానిక టీవీఎస్ కళ్యాణ సదన్ నందు గురువారం నాడు శ్రౌత విద్య పారవారపారీణ అరవిత్తూర్ విశ్వనాథ శ్రౌతుల వారి 105వ జయంతి వేడుకలు ఘనంగా ఆయన శిష్యబృం దం మాచవోలు భాస్కర శర్మ బండత్మకూరు చంద్రశేఖర్ నాగభూషణ శర్మ బండ త్మకూరు రామచంద్ర శర్మ, భట్టారం రవిశర్మలు నిర్వ హించారు.ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ కలశ స్థాపన చెన్నై వేద పండితులు ఆర్ శివప్రసాద్ శ్రౌతి శశివరామకృష్ణ శ్రౌతి సామ వేద పారాయణం నిర్వహించారు. అరవిత్తూర్ భర్గ గణపతి శాస్త్రి సూరమ్ సుకుమార ఘనాపాటి చంద్రశేఖర అవధాని పోలేపల్లి వివేక్ శర్మ శ్రీనివాస శాస్త్రి వేద పఠనం ఆశీర్వాదం నిర్వ హించారు. సాయంత్రం అష్టకాల రాజేశశ్విని శ్రీ ధృతి పొలం రాజు ప్రీతి సంగీత కచేరి నిర్వహిం చారు. కార్యక్రమానికి టీవీఎస్ కళ్యాణ సదన్ మేనేజింగ్ ట్రస్ట్ దేశభట్ల ఫణిరత్నం, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బుచ్చి భువనేశ్వరి ప్రసాద్, సుబ్రమణ్యం, సూరి, పండితులు, పలువురు విశ్వనాథశ్రోతుల శిష్యులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో ఎన్ఈపీ-2020పై అవగాహన




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యూ)లో జాతీయ నూతన విద్యా విధానం ఎన్ఈపి - 2020లోని బహుళ ప్రవేశం-బహుళ నిష్క్రమణ (ఎంఈఎంఈ) వ్యవస్థపై అవగాహన కార్యక్రమం జరిగింది. పీఎం-ఉష పథకం క్రింద నిర్వహించిన ఈ సమావేశంలో అనుబంధ, స్వయంపాలిత కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నా రు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు కార్యక్ర మాన్ని ప్రారంభించి భారత ఆర్థిక లక్ష్యాలు, యువత బాధ్యతపై మాట్లాడా రు. డాక్టర్ టి.రవీందర్ రెడ్డి ఎంఈఎంఈ, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఏబీసీ) వ్యవస్థల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు అకడమిక్ స్వేచ్ఛ, నైపుణ్యాభివృద్ధి, 7 సంవత్సరాల్లో తిరిగి చేరే (రీ-ఎంట్రీ) అవకాశం, సంపాదించిన క్రెడిట్‌ల భద్రత వంటి అంశాలను వివరించారు.కార్యక్రమం ద్వారా కళాశాలలు ఎంఈఎంఈ అమలు దిశగా అనుసరించాల్సిన మార్గ దర్శకాలపై అవగాహన పొందాయి.

## ఆత్మకూరు పట్టణంలో గోమాతల బెడద




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ అందరికీ ఇబ్బందికరంగా, అసౌకర్యంగా ఉంటోంది. పట్టణంలో ఎక్కడ చూసినా గుంపులుగా ఆవులు ఉంటున్నాయి. ప్రధానరహదారిపై ఎక్కడబడితే అక్కడే ఆవులు అధికంగా ఉంటూ వాహనాల ట్రాఫిక్‌కు తరచూ అంతరాయంగా ఉండడంతో పాటు పాదచారులు భయాందోళనకు గురవుతుంటారు. ద్విచక్రవాహనాకారులు కూడా ఆవుల వలన ఇబ్బందిపడుతుంటారు. స్కూళ్ళకెళ్ళే విద్యార్థులు ఆవులను చూసి ఆందోళన చెందుతుంటారు. కొన్ని ఆవులు దుకాణాల్లో దూరి పలు వస్తువులను లాగేస్తుంటాయి. ద్విచక్రవాహనాలకు ఏదేని లగేజి తగిలించి ఏమాత్రం ఆదమరిచినా ఆవులు లాగి పడేస్తుంటాయి. అనేక వస్తువులు, కూరగాయలు, పండ్లు తదితరాలను లాగిపడేస్తుండడంతో అవి పనికిరాకుండా పోతున్నాయి. కొందరు యజమానులు ఈ ఆవులను ఇళ్ళ వద్ద ఉంచకుండా వదిలేస్తున్నందున అవి పట్టణమంతా కలియదిరుగుతూ ప్రధానరహదారిపై రోడ్డుమధ్యలో తిష్టవేస్తూ ఇబ్బందికరంగా ఉంటోంది. ఆత్మకూరులో కోతులు, కుక్కల బెడదతోపాటు ఆవుల బెడద కూడా తీవ్రంగా ఉందని, అత్యంత అసౌకర్యంగా, ఆందోళనకరంగా ఉంటుందని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అమ్మా.. కరుణిస్తావా..!

(మొదటి పేజీ తరువాయి)

దయనీయమైన పరిస్థితిలో ఉండడంతో నిమ్మ రైతులు గత పదేళ్లుగా నరకమంటే.. ఏంటో ఎదుర్కొంటున్నారు. దాదాపు 200 ఎకరాలకు పైగా ఈ ప్రాంతంలో నిమ్మ రైతులు సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న నిమ్మ రైతులు తమ నిమ్మకాయలను మార్కెట్‌కు తర లించేందుకు ఎక్కువగా గూడూరులోని నిమ్మ మార్కెట్‌కు తరలిస్తుంటా రు. అలాగే మిగిలిన వరి రకరకాల పంటలు కలిగిన రైతులు తమ వాహనాల్లో రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో కీలకమైం ది. అలాగే ఈ ప్రాంతంలో ఎంతో పవిత్రత కలిగిన తలుపూరు వెంక య్యస్వామి ఆశ్రమం ఉండడం, ఆయన ప్రియశిష్యులు స్వామి సమర్థ సద్గురు నారాయణస్వామి ఇప్పటికీ సజీవులుగా ఉండి భక్తులను ఆశీర్వదిస్తుండడం.. తలుపూరు ఒక దివ్య క్షేత్రంగా వెలుగొందడంతో భక్తుల రాకపోకలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. అలాగే పవిత్ర పుణ్యక్షేత్ర మైన సిద్ధయ్య కోన ఈ ప్రాంతంలోనే ఈ రహదారిలోనే ఉండడం వల్ల భక్తుల రాకపోకలు ఈ మార్గం గుండానే సాగుతుంది. రోడ్డు నిర్మాణం దారుణంగా ఉండడంతో ప్రయాణీకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రమంతా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చురుగ్గా సాగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంత రోడ్డుకు మోక్షం ఎందుకు లభించలేదన్న ఆవేదన రైతాంగంలో నెలకొంది. ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు వచ్చేందుకు అమ్మ



కంటిచూపు ఎర్రగా చేసినందువల్ల భయపడుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత దారుణమైన పరిస్థితులను ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్నారంటే అమ్మ యొక్క ఆగ్రహం కాంట్రాక్టర్లపై కమిషన్ల మత్తు ఎలా ఉందో అవగాహతమవుతుంది. దీనివల్ల కాంట్రాక్టర్లు రోడ్డు నిర్మాణానికి ముందుకు రాకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు నరకానికి రహదారిగా పేర్కొన్న ఈ రోడ్డుపై అత్యంత ప్రమాద భరితంగా ప్రయాణం సాగించాల్సి వస్తుంది. ఇకనైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు గుర్తించి ఈ ప్రాంతానికి పట్టిన దౌర్భాగ్యాన్ని తొలగించి రోడ్డు నిర్మాణానికి పూనుకోవాల్సిందిగా పలువురు ప్రజలు, రైతాంగం కోరుతున్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు, నేతలకు భరోసానిచ్చారు. డివిజన్‌లో పార్టీ పటిష్టత దిశగా పని చేయాలని సూచించారు. రాబోయే వైసీపీ ప్రభు త్వం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తకు, సముచిత గౌర వంతోపాటు స్థానం కల్పిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలను ప్రజలు అసహ్యించుకుంటు న్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ఘన విజయం సాధించి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతార ని.. ప్రజలకు మంచి రోజులు వస్తాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కార్యకర్తలు ప్రతి ఒక్కరికి సముచిత స్థానం, గౌరవం దక్కడంతో పాటు వారికి అన్ని విధాల మేలు చేకూరు స్తారని తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అంటే మాకు ఎప్పటికి అభిమానమేనని వారు తెలిపారు. డివిజన్‌లో పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తామని తెలిపారు.

## భావితరాల కోసం.. స్వర్ణాంధ్ర విజన్-2047

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు రానున్న ఐదేళ్ళలో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టనున్న స్వర్ణాంధ్ర-2047 ప్రణాళిలకలను మంత్రికి వివరించారు. రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం, పరిశ్రమ ల స్థాపనకు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, పీ4 వంటి 10 సూత్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్-2047 లక్ష్యాలకనుగుణంగా ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు చేసిన గొప్ప ఆలోచన స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్, ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశాలను గుర్తించి లక్ష్యసాధనకు అధి కార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి నుండి వార్డు కౌన్సిలర్ వరకు, చీఫ్ సెక్రటరి నుండి కిందిస్థాయి అధికారి వరకు ప్రజలంతా తమ ఆలోచనలను ఈ విజన్ ప్లాన్‌లో పొందుపర చాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆనం కోరుతున్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 యాక్షన్ ప్లాన్‌ను పవిత్ర భగవ ద్గీత, ఖురాన్, బైబిల్‌లతో సమానంగా భావించాలని అధికారులకు ఆయన సూచించారు. మన నియోజకవర్గంలో అభివృద్ధికి అనేక అవకా శాలున్నాయని, మే 1న ఆత్మకూరు సమీపంలోని నాగరంపేటవద్ద ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారని, బాలికల విద్యాభివృద్ధికి అనేక విద్యాలయాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజి రానుందన్నారు. ఆత్మ కూరు నియోజకవర్గానికి నోడల్ అధికారిగా స్థానిక ఆర్డీవో పావనిని ప్రభుత్వం నియమించిందని, ఆయనతోపాటు కొందరు అధికారుల టీమ్ కూడా ఈ ప్లాన్ రూపకల్పనలో కీలకంగా పని చేస్తుందని ఆయన తెలిపారు. అధికారులు విజన్-2047 పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులంతా సహకరించాలని మంత్రి ఆనం కోరుతున్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరం.. సేవా కార్యక్రమాలు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగో రోజుకు చేరుకుంది. వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ యూనిట్ 5 విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొని గ్రామ పరిసరాలను శుభ్రం చేశారు.తరువాత పచ్చదనం, పరిశుభ్రత, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల నినాదాలు, ప్లకార్డులు గ్రామ ప్రజలలో మంచి స్పందనను తెచ్చాయి. శిబిరం 30 తేదీ వరకు కొనసాగుతుందని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పిబి. సుచరిత తెలిపారు.

# మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దు

**కావలి, మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు కోరారు. జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మనోహర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోహర్ బాబు మాట్లాడుతూ.. డ్రగ్స్ వినియోగం సరదాగా ప్రారంభమై జీవితాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ వినియోగించేవారు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యాన్ని కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వినియోగం వలన శరీరంలోని పలు అవయవాలు దెబ్బతిని, మరణానికి దగ్గరవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు చదువు మీద దృష్టి సారించాలని, తనలోని నైపుణ్యాలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన డ్రగ్స్ వద్దు బ్రో – స్కిల్స్ ముద్దు బ్రో అని నినాదాలు చేయించారు. కావలి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ.. సరదాగా సిగరెట్‌తో ప్రారంభం అయ్యి, చివరకు మాదక ద్రవ్యాలకు బానిస కావడంతో జీవితం ముగిసి పోతుందని అన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు అలవాటు చేయాలని ప్రయత్నిస్తే ఉపాధ్యాయులకు, పోలీస్ వారికి తెలపాలని అన్నారు. పోలీస్ శాఖ ఈగిల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్‌మెంట్) విభాగం ద్వారా రెడ్ క్రాస్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ సహాయంతో అవగాహనా కార్యక్రమాలు




నిర్వహిస్తున్నామన్నారు. న్యాయవాది బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగ నివారణకు ఎన్‌డిపిఎస్ చట్టం (ఎన్‌డీపీఎస్ యాక్ట్) అంటే 'నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985' ఏర్పాటు చేశారని, ఈ చట్టం భారతదేశంలో మాదకద్రవ్యాల ఉత్పత్తి, తయారీ, సాగు, స్వాధీనం, అమ్మకం, కొనుగోలు, రవాణా, నిల్వ, వినియోగాన్ని నిషేధిస్తుంది. ఇది భారతదేశంలో మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నియంత్రించడానికి ఈ చట్ట ప్రకారం మాదక ద్రవ్యాలతో దొరికితే 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, కావున విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జెఆర్‌సి కోఆర్డినేటర్ ఎస్.రమణయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ జి.హరనాథ్‌లు పాల్గొన్నారు.

# తాలుకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘు అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ మజీద్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి తాలుకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ మజీద్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గురువారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్ర ఆవరణల్లో ఎన్నికల అధికారిగా షేక్ మహ్మద్ జావీద్, సహాయ ఎన్నికల అధికారిగా వీ.ఫణీంద్రల సమక్షంలో ఉదయగిరి తాలుకా ఏపీజీఈఏ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. తాలుకా ఏపీజీఈఏ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ మజీద్, అసోసియేట్ అధ్యక్షుడిగా జగన్మోహన్, కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్, ట్రెజరర్గా ఎండీ రియాజ్, ఉపాధ్యక్షులుగా ఖాజా ముబారక్, వీ.రమాదేవి. కార్యనిర్వాహక కార్యదర్శిగా పెంచలరావు, సంయుక్త కార్యదర్శులుగా మన్సూర్‌అలీ, లింగరాజు, శ్రీదేవిలను సభ్యుల సమ్మతితో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు బీ.సుధాకర్‌రెడ్డితోపాటు ఎన్నికల అధికారులు, ఉద్యోగులు, స్నేహితులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# గొల్ల రమేష్, గొల్ల అనూష దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు అగ్ని ప్రమాద బస్సు దుర్ఘటనలో దురదృష్టకరంగా ప్రాణాలు కోల్పోయిన గొల్ల రమేష్, గొల్ల అనూష, వారి ఇద్దరు చిన్నారి పిల్లల దశదిన కర్మకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు కాకర్ల సురేష్ పుష్పాంజలి ఘటించి, వారికి హృదయపూర్వక నివాళులర్పించారు. ఈ బాధాకర సందర్భంలో ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అమాయక ప్రాణాలను కోల్పోయిన ఈ విషాదం ఎంతో కలచివేసిందని అన్నారు. వారి కుటుంబ సభ్యులను ప్రత్యక్షంగా పరామర్శించిన ఎమ్మెల్యే, ఈ అకస్మాత్తు జరిగిన విషాదాన్ని తట్టుకుని నిలబడేందుకు ధైర్యం, ఓర్పు నింపాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యుల హృదయాలకు మనశ్శాంతి, ధైర్యం, ఆత్మస్థైర్యం ప్రసాదించాలని కోరుకున్నారు. అలాగే బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సహాయం, మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని దేవుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, స్నేహితులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సంగం సర్కిల్ ఇన్స్పెక్టర్ వేమారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాల మీద విద్యార్థులకు ఎగ్జాంపుల్స్ ద్వారా వివరించి విద్యార్థులను మోటివేట్ చేయడం జరిగింది. అదేవిధంగా ఎస్ఐ ఏ.సైదులు మాట్లాడుతూ.. నేడు విద్యార్థులు చిన్న విషయాలకే సూసైడ్ చేసుకోవడం జరుగుతుంది అలాకాకుండా విద్యార్థులు వాళ్ళ భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవాలని బాధ్యతను గుర్తుతెరిగి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. పదవ తరగతిలో ఎస్ఎస్‌లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి ప్రధానోపాధ్యాయులు కె.దొరస్వామిరెడ్డి ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి పరిధిలోని నేషనల్ హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉత్తరాఖండ్‌కు చెందిన వ్యవసాయ వలస కూలీ దుకి రామ్ రాయ్ అక్కడికక్కడే మృతి చెందారు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. గురువారం గట్టుపల్లి–చింతలపాలెం హత్య కేసు స్థలాన్ని పరిశీలించి తిరిగి వస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు కారణమైన వాహనదారుడిని తక్షణమే పట్టుకోవాలంటూ పోలీసులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు. సంఘటనా స్థలంలో ఉన్న మిగతా 20 మంది వలస కూలీలను పరామర్శించి, వారికి పూర్తి భరోసా ఇచ్చారు. 'ఈ కష్ట సమయంలో మీ అందరికీ నేను అండగా ఉంటాను' అని ధైర్యం చెప్పారుబాధిత కుటుంబం పట్ల మానవత్వం చాటుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తన ఉదారతను ప్రదర్శించారు. వలస కూలీల తక్షణ ప్రయాణానికి తోడ్పడేందుకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరఫున వారికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతి చెందిన దుకి రామ్ రాయ్ మృతదేహాన్ని అతని స్వగ్రామమైన ఉత్తరాఖండ్‌కు పంపడానికి ప్రభుత్వం, అధికారులతో సమన్వయం చేసి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి జగనన్న లేఅవుట్లో గత ప్రభుత్వం పేదలకు ఆప్షన్–3 కింద థర్డ్ పార్టీ నిర్మించిన బేస్మెంట్ల నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలు పాటించారా.. లేదా.. అన్న విషయాన్ని అధికారులు, కాంట్రాక్టర్ల సమక్షంలో క్వాలిటీ కంట్రోల్ బృందం గురువారం రీ బాండ్ హ్యామర్ టెస్ట్ నిర్వహించింది. లేఅవుట్లో ఆప్షన్–3 కింద లబ్ధిదారులు, అధికారుల సంయుక్త ఒప్పందంతో 141 పక్కాగృహాల బేస్మెంట్ల నిర్మాణాన్ని అప్పగించింది. అయితే కాంట్రాక్టర్ ప్రభుత్వం ఇచ్చిన నగదుతో బేస్మెంట్ నిర్మాణాన్ని తూతూమంత్రంగా నిర్మించి పక్కాగృహాల నిర్మాణాలను చేపట్టలేదు. ప్రస్తుతం ఆ బెస్మెంట్ పై తదుపరి ఇళ్ల నిర్మాణం. చేయవచ్చా.. లేదా.. పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించడంతో క్వాలిటీ బృందం టెస్ట్ నిర్వహించి యాప్లో నమోదు చేశారు. అయితే క్వాలిటీ కంట్రోల్ బృందం చేపట్టిన టెస్ట్లో బేస్మెంట్ స్ట్రెంత్ 28 రావాల్సి ఉండగా చాలా బేస్మెంట్లకు 15 నుంచి 18 మాత్రమే వచ్చిందని, అవి ఇంటి నిర్మాణానికి పనికిరావనేది సమాచారం. మరి అధికారులు ఏం చర్యలు తీసుకొంటారో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇన్చార్జి ఏఈ షరీఫ్, వర్కుఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శివయ్య, రవి, ఆదిశేషారెడ్డి, నరసింహా, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ నాయకుడు హత్య..

# బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

▶ కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం గట్టుపల్లి చింతల పాలెం కు చెందిన టీడీపీ నాయకుడు గొట్టిపాటి ప్రసాద్ నాయుడును గుర్తు తెలియని వ్యక్తులు గొంతుకోసి హత్య చేయడం దారుణమని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రసాద్ నాయుడు తనకు ఎంతో సన్నిహిత వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ ఘటన నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలలో రాత్రి వేళల్లో అందని వైద్యం

## ఇబ్బందులు గురవుతున్న రోగులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ప్రభుత్వ వైద్యశాలలు ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యమైన మందులు నిపుణులైన వైద్యులు వైద్యశాలలో 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని ఒకపక్క ఆరోగ్య వైద్య శాఖకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ కావలి పట్టణంలో ప్రభుత్వ వైద్యశాల అందుకు విరుద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూపర్నెంట్ వైద్యాధికారిని కావలి చుట్టుపక్కల ప్రాంతాల్లో చేవూరు దగ్గర నుండి అల్లూరు వరకు కూడా ఎక్కడ ఏ ప్రమాదం జరిగినప్పటికీ, గర్భిణి స్త్రీలు అనారోగ్యంగా ఉన్నవారు ఇదే వైద్యశాలకు రావాలి. 100పడకల వైద్యశాల జిల్లాలోని మంచి వైద్యం అందించేటువంటి అధునాతమైన పరికరాలు ఉన్న వైద్యశాల కావలి ప్రజా వైద్యశాల ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న ఈ వైద్యశాలకు కొంత మంది వైద్యాధికారులు, అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది చెడ్డ పేరు తీసుకురావాలని ఉద్దేశంతోనో మరి ఏమో.. తెలియదు కానీ రాత్రి 10గంటల తర్వాత అత్యవసర చికిత్స కొరకు వస్తే నిరాకరిస్తున్నట్లు కావలి పట్టణం ప్రజలు అనేకమంది ఫిర్యాదులు వస్తున్నాయి. అయితే ఇవి ఏమి పట్టనట్టుగా అధికారులు ఉన్నారు. నాకు అధికార పార్టీ అన్నదండలు బాగున్నాయని కొంతమంది దగ్గర వినిపించడం, వచ్చిన ప్రతి వారికి ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ ప్రభుత్వం మాకు అండదండలు ఉన్నా యని కాలం గడుపుతున్న ఈ వైద్య అధికారులు పై రాష్ట్ర ప్రభుత్వం, కావలి శాసనసభ్యులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎందుకు వైద్యం నిరాకరి స్తున్నారు. అర్థం కావడం లేదని ప్రజలు తమ బాధను వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ వైద్యశాల మీద గతంలో చెడు అభిప్రా యం




ఉంది. నూతనంగా ఏర్పడిన, ఈ ప్రభుత్వంలోనైనా సరిదిద్దితే బాగుంటుందని వైద్యశాలకు వచ్చువారు పేదవారే కానీ ధనికులు కాదని ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలు కోరుతున్నారు.

# మాక్ శాసనసభ మంత్రి పూజితకు అదాని ఫౌండేషన్ సన్మానం




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో జరిపిన మాక్ అసెంబ్లీ కార్యక్రమాలకు సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం కృష్ణపట్నం జడ్పీ హైస్కూల్ నుండి హాజరై రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి హోదాలో ప్రసంగించిన హైస్కూల్ విద్యార్థిని కే.పూజితకు గురువారం స్కూల్ ఆవరణలో సన్మాన కార్యక్రమం జరిగింది. అదానీ ఫౌండేషన్ ఉతాన్ ఎడ్యుకేటర్స్ ఆధ్వర్యంలో హై స్కూల్ ఉపాధ్యాయులు సమక్షంలో సన్మాన కార్యక్రమం జరిపారు. అక్కడ మాట్లాడిన తీరు ప్రశంసనీయమని పలువురు అభినందించారు. అదేవిధంగా భారత రాజ్యాంగం పట్ల గౌరవం చూపుతూ చేసిన ప్రసంగం అద్భుతంగా ఉందని కొనియాడారు. ఏకేపీఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ ఆశీస్సులు కూడా ఉంటాయని భరోసా ఇచ్చారు. చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం సరళ, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అధికార మదంతో పెట్రేగిపోతున్న

# పమిడి రవికుమార్ చౌదరిపై చర్యలు తీసుకోవాలి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో శారీరకంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని వారి నుండి నాకు నా కుటుంబానికి ప్రాణహాని ఉందని నాకు రక్షణ కల్పించాలని కావలికి చెందిన గీతాంజలి అనే మహిళ గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ కార్యాలయం నందు తల్లి బిడ్డతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2016 సంవత్సరంలో దగదర్తి మండలం మనుబోలుపాడుకు చెందిన చేజర్ల మహేష్ రెడ్డితో వివాహం జరిగిందని వివాహం జరిగిన కొద్ది రోజుల నుండి తన భర్త తనను వేధిస్తున్నాడని వాపోయారు అలానే తన భర్తకి నాకు మధ్య పమిడి రవికుమార్ చౌదరి గొడవలు పెట్టి సర్దుబాటు చేయకుండా మా ఇంట్లో ఎవరూ లేని సమయంలో నన్ను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అలానే హైదరాబాదులో ఉన్నప్పుడు కూడా నా భర్తతో కలిసి కాపురం చేస్తుండగా నా భర్త లేని సమయంలో రవికుమార్ చౌదరి ఇంటికి వచ్చి నన్ను అనేక రకాలుగా మాటలతో మానసిక వేదనకు గురి చేశారని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. మునుగోలుపాడు గ్రామంలోని ఆయన గెస్ట్ హౌస్ నందు నన్ను నా భర్త ముందు కొంతమంది చేత నాపై దాడి చేయించారని బ్రతిమిలాడిన కూడా ఆయన వినకుండా క్రూరంగా ప్రవర్తించారని, ఆమె తల్లి తన బిడ్డ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ విషయంపై గతంలో కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఆ కేసు కూడా కోర్టులో జరుగుతుందని తెలిపారు. ఆ కేసు నిమిత్తం వాయిదాకు హాజరయ్యేందుకు కావలి కోర్టుకు వస్తుండగా నా భర్త మరికొందరు నాపై మా అమ్మ కామాక్షిపై దాడి చేశారని, ఈ విషయంపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే ఈ దాడి చేయడానికి కారణం కూడా రవికుమార్ చౌదరి అని, రాజకీయ అండదండలతోనే వారు ఇలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అయితే నా భర్తను కూడా ఆయన దగ్గరే పెట్టుకుని నా భర్తకు నాకు విభేదాలు సృష్టించి




కాపురం చేయకుండా చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. పమిడి రవికుమార్ చౌదరికి సంబంధించిన వ్యక్తులు మమ్మల్ని చంపేందుకు మా ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకు నా కుటుంబానికి పమిడి రవికుమార్ చౌదరి నుంచి నా భర్త వైపు నుండి ప్రాణ హాని ఉందని వారి నుండి మమ్మల్ని రక్షించాలని పోలీసులను కోరారు.

# చేపల పెంపకంపై మత్స్య రైతులకు శిక్షణ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు మండల కేంద్రం మత్స్య కళాశాలలో రెండో రోజు గురువారం చేపల పెంపకంపై మత్స్య రైతాంగానికి నైపుణ్యాభివృద్ధి అంశంపె శిక్షణ కార్యక్రమం జరిగింది. ఉత్తమ యాజమాన్య పద్ధతులు, దృఢమైన ఆక్వా సాగు, లార్వా పెంపకంలో మెరుగైన విధానాలు, తదితర అంశాల పైన శాస్త్రవేత్త హరి సాధు, అసిస్టెంట్ ప్రొఫెసర్ సందీప్ రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనింగ్ ఆర్గనైజర్ డాక్టర్ పి.ఆనంద్ ప్రసాద్ మాట్లాడారు. జాతీయ మత్స్య అభివృద్ధి మండలి సహకారంతో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. జిల్లాస్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన తర్వాత చేపల పెంపకంలో మెరుగైన ఫలితాలు సాధించాలని ట్రైనింగ్ ఆర్గనైజర్ తెలియజేశారు. కార్యక్రమంలో చేపల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి ప్రాథమిక దశలోనే గుర్తించండి

● కుష్టు వ్యాధి సర్వే తనిఖీలో డాక్టర్లు



**కావలి, మేజర్‌న్యూస్ :** జిల్లావ్యాప్తంగా నవంబర్ నెల 17వ తేదీ నుండి 30 తేదీ వరకు జరుగుతున్న కుష్టు వ్యాధి సర్వే తనిఖీల నిమిత్తం జిల్లా వైద్యాధికారి డాక్టర్. సుజాత, అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ ఖాదరవల్లి కావలి పుల్లారెడ్డి నగర్, రాజీవ్ నగర్ పరిసరాల్లో జరుగుతున్న కుష్టి వ్యాధి సర్వే తీరును పరిశీలించారు ఆఫీస్ ప్రాంగణంలో కావలి డివిజన్ ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పీకి ఆర్సి హెచ్. 2.0 శిక్షణకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రస్తుతం కుష్టిపై జరుగుతున్న సర్వేను, ఇతర కార్యక్రమాల గురించి వీరందరికీ తగు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. బిజిత, అర్బన్ మెడికల్ అధికారి డీపీఎంఓ నర్సారెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు ఆటవస్తువుల కిట్లు పంపిణీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటవస్తువుల కిట్‌లను గురువారం ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత పంపిణీ చేశారు. స్తానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ కిట్లను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో పూర్వప్రాథమిక విద్య అందిస్తుండే విషయం విధితమే. ఇందుకుగాను ప్రభుత్వం చిన్నారులను ఆడించేలా ఆటవస్తువులను ప్రభుత్వం సరఫరా చేయగా వాటిని సునీలత అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ ఆటవస్తువులను సద్వినియోగం చేయాలని, వాటిద్వారా చిన్నారులకు ఆటపాటల పూర్వప్రాథమిక విద్యను సక్రమంగా అందించాలని సిడిపివో సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు డి.శ్రీదేవి, జి.కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పబ్లిక్, లీడర్షిప్ స్పీకింగ్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** పబ్లిక్, లీడర్‌షిప్ స్పీకింగ్ విభాగంలో బాలాజీ నగర్ నారాయణ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి, నైపుణ్యం, ఆత్మవిశ్వాస నెల్లూరికే గర్వకారణమని వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు. గ్రేడ్ 1 విద్యార్థి శ్రీ రామ్ చరణ్‌కు మొదటి బహుమతి, అంజలి తన్విక గ్రేడ్ 3కు దృతీయ బహుమతి, హన్విక గ్రేడ్2 మొదటి బహుమతి ప్రైజ్రసాధించారు.



# స్పోర్ట్స్ మీట్‌లో విజేతలకు బహుమతులు





**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం గురువారం జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో విజేతలకు బహుమతులు అందజేశారు. తొలిత ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి పోటీలలో ప్రారంభించి క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. సంద ర్భంగా జరిగిన పోటీలు వాలీబాల్ గేమ్‌లో విన్నర్స్ వివేకనంద డిగ్రీ కాలేజీ రన్నర్స్‌గా నేతాజీ వికాస్ ఇంటర్ విద్యార్థులు గెలుపొందారు. అలాగే రన్నింగ్ రేస్ ఫస్ట్ ప్లేస్ నేతాజీ వికాస్ సిహెచ్ ప్రవీణ్ ప్రథమ స్థానంలో వైఆర్ జూనియర్ కాలేజ్ ద్వితీయ స్థానంలోజడ్పీ బాలురు గెలుపొందగా ఖోఖో టీంలో వివేకానంద కాలేజ్, నేతాజీవికాస్ వైఆర్ జూనియర్ కాలేజ్ ఊట్కూరు జడ్పీ హైస్కూల్ జిల్లా పరిషత్ వింజమూరు విద్యార్థినీ విద్యార్థులు గెలుపొందారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి మేర యువభారత్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ మెడల్స్ కప్స్ మెమెంటోస్ స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి జిల్లా యూత్ ఆఫీసర్ కె.మహేంద్రరెడ్డి జడ్పీ బాయ్స్ హెడ్మాస్టర్ సిహెచ్ మాలకొండయ్య చేతులు మీదగా గెలుపొందిన క్రీడాకారులకి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ వాగాల శ్రీహరి మండల స్థాయి కాలేజీల పీడీలు, మేరా యు భారత్ వింజమూరు క్లస్టర్ వాలంటరీ ఫిజికల్ డైరెక్టర్ పిడి తిరుపాలు అంజయ్య శ్రీనివాసులు వెంకటేష్ రజిని విలాషిని సుమారు 200 మంది క్రీడాకారులపై బ్లాక్ లెవెల్ క్రీడలలో పాల్గొన్నారు.

# ఆలయ చైర్మన్‌గా మన్నెం నీలిమ ప్రమాణస్వీకారం

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని అతిపురాతన పవిత్ర క్షేత్రమైన శ్రీ ఖరేశ్వర స్వామి దేవస్థానంలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఘనంగా, వైభవంగా జరిగింది. మాజీ సర్పంచ్ మన్నెం నీలిమ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేపట్టింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోమ్మి సురేంద్ర మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అనుమతి మేరకు మన్నెం నీలిమను దేవస్థాన కమిటీ చైర్మన్‌గా నియమించామని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ ఖరేశ్వర స్వామి దేవస్థానం అత్యంత ప్రాచీనమైన పవిత్ర స్థలం అని, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని వివరించారు. అలాగే శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయానికి గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సీసీ రోడ్ల



నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, విజయ డైరీ డైరెక్టర్ చిన్నబాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, మన్నెం మధుసూదన గౌడ్,మాజీ సర్పంచ్ తాళ్లూరు వెంకటరమణయ్య, ఆలయ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు రాజు అయితేనే రాష్ట్రానికి మేలు : పసుపులేటి

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రానికి వెన్నుముకైనా రైతు రాజు అయితేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని మండల తెలుగు యువత అధ్యక్షులు పసుపులేటి వికాస్‌బాబు తెలిపారు. గురువారం సీతారామపురంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి వికాస్‌బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వికాస్ బాబు మాట్లాడుతూ.. రైతులు సరైన ప్రణాళికతో పంటలు వేయకపోవడం వల్లనే నష్టాలు వాటిల్లుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో వ్యవసాయ అధికారుల్ని సమన్వయ పరిచి రైతులకు సలహాలు ఇచ్చి ముందుకు నడిపే విధంగా విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎప్పుడూ వేసే పంటలు కాకుండా, అధిక దిగుబడి లాభాలు వచ్చే పంటలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. నీటి వినియోగం సైతం ఎక్కువ కాకుండా తక్కువ నీటి వినియోగంతో పంటలు చేతికి వచ్చే విధంగా రైతులు తెలుసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సందేశాన్ని రైతులకు వినిపించారు. రైతులు సకాలంలో అధిక లాభాలు వచ్చే పంటల సాగు చేస్తే వచ్చే లాభాలు, సాగునీటి వినియోగం, ప్రకృతి వ్యవసాయంపై, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారం రెడ్డి పల్లి సహకార సంఘం చైర్మన్ సోమనబోయిన రాజశేఖర్, జనసేన నాయకులు భోగినేని కశీర్వత్తయ్య, నీలిరత్తయ్య, ఎస్కే బాబు, జయరాములు, తోట ఏడుకొండలు, నారిసెట్టి అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణంపల్లిలో రైతన్న మీకోసం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణంపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో పంటలు సాగు చేసే రైతులు విత్తనశుద్ధి, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వివరించారు. అనంతరం బిందు, తుంపర్ల సేద్య పరికరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాజుపాలెంలో రైతన్న మీకోసం కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చుంచులూరు రాజుపాలెం గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు పాల్గొని రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తుందన్నారు. దీంతోపాటు ఆత్మకూరు నియోజకవర్గంతోపాటు ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలోని రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని ఎన్.కవిత, ఏఈఓ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు యలగాల వెంకటేశ్వర్లు, కర్రావుల శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

## జనరల్ ఫిజీషియన్‌గా రాజేశ్వరి బాధ్యతలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో జనరల్ ఫిజీషియన్‌గా డాక్టర్ రాజేశ్వరి బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ రాజేశ్వరి రెగ్యులర్ జనరల్ ఫిజీషియన్ వైద్యురాలిగా విధులో జాయిన్ అయ్యారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇకనుండి ప్రతిరోజు ఓపి సేవల్లో అందుబాటులో ఉంటారు. నూతనంగా విధుల్లో చేరిన ఆమెకు ఆసుపత్రి సిబ్బంది, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్‌లు గురువారం కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ.. బీపీ, షుగర్, పక్షవాతం, అన్ని రకమైన విష జ్వరాలు, థైరాయిడ్, పాము కాటు, పాయిజన్ కేసులతోపాటు అన్ని రకాల జబ్బులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కావున పొదలకూరు మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## శిక్షణ తరగతులను పర్యవేక్షించిన అధికారులు




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో రెండవ రోజు గురువారం నిర్వహించిన 'సక్సెస్ మంత్ర' వ్యక్తిత్వ వికాసం శిక్షణా తరగతులలో ఉదయం జరిగిన సెషన్‌కు మెప్మా సీఓలు, ఆర్‌పీలు, ఎస్‌హెచ్‌జీలు, ఆశా వర్కర్లు హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన శిక్షణలో మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, డీకే మహిళా కళాశాల విద్యార్థులు, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణా తరగతులను నెల్లూరు నగర పాలక సంస్థ టీపీఆర్ఓ వాసు బాబు, డిప్యూటీ డైరెక్టర్ మాధురిలు పర్యవేక్షించారు.

## జాదూగర్ పితారే కిట్ బాక్సుల పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎంఈవో కార్యాలయంలో గురువారం ప్రధానోపాధ్యాయులకు జాదూగర్ పితారే కిట్ బాక్సులను ఎంఈవో-2 టీ.శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ తూ మండలంలోని తొమ్మిది పాఠశాలలకు జాదూగర్ పితారే కిట్ బాక్సులను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఆ కిట్లను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కిట్లను పాఠశాల స్టాక్ రిజిస్టర్ నందు నమోదు చేసి విద్యార్థులకు అందజేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీవీరబ్రహ్మేంద్ర కళ్యాణమండపానికి 2లక్షల విరాళం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణ బైపాస్‌రోడ్డువద్ద వెలసియున్న శ్రీశ్రీశ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద నిర్మించనున్న నూతన కళ్యాణ మండపానికి నిత్యాన్నదాత, శ్రీ సాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 2లక్షల రూపాయల విరాళాన్ని గురువారం అందజేశారు. శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమండప నిర్మాణ భూమి పూజలు ఆయన పాల్గొని తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన భూమిపూజలో పాల్గొన్నారు. తాను ఈ కళ్యాణమండప నిర్మాణానికి ప్రకటించిన 2లక్షల రూపాయలను నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు పరమేశ్వరరెడ్డిని ఆశీర్వదించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. విరాళం అందించిన కంచికి ఆలయ కమిటీసభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తాను ఈ ఆలయ కళ్యాణ మండపానికి తనవంతు సహకారమందించడం ఎంతో సంతోషంగా ఉందని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్‌సభ్యులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు ఎం.చెంచురత్నం, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు ఎంసీ ఫౌండేషన్ యూనిఫామ్ వితరణ

**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనిఫామ్ బట్టలను పంపిణీ చేశారు. మండలంలోని పోకూరిపల్లి గ్రామంలో చెన్ను గార్డెన్‌లో గురువారం ఎంసీ ఫౌండేషన్ అధినేతలు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, రాపూరు మండల టీడీపీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి తదితరులు విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ.. ఎంసీ ఫౌండేషన్‌ను దివంగత రాపూరు మండల మాజీ ఎంపీపీ, తన బావగారైన చెన్ను బాలకృష్ణారెడ్డితో కలసి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీ ఫౌండేషన్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ మండలం టీడీపీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిని కోరారు. ఈ మేరకు కళాశాలలోని 70మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతలు చొప్పున యూనిఫామ్ అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు అందించిన యూనిఫామ్ తోపాటుగా వాటిని కుట్టించు కునేందుకు అవసరమైన నగదును కూడా తాను వ్యక్తిగతంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్డీసీసీబీ చైర్మన్ మెట్టుకూరు ధనంజయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య మాట్లాడుతూ.. విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేయాలని అడిగిన



వెంటనే తమ అభ్యర్థనకు స్పందించి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ బట్టలు అందజేసిన ఎంసి ఫౌండేషన్ అధినేతలు మెట్టుకూరు ధనంజయరెడ్డి, చెన్ను తిరుపాల్ రెడ్డి, చెన్ను అశోక్ రెడ్డి తదితరులకు ధన్యవాదాలు తెలిపి ఎన్డీ డీసీసీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, చెన్ను తిరుపాల్‌రెడ్డి, చెన్ను అశోక్‌రెడ్డి తదితరులకు కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతయ్య అధ్యాపకులు, విద్యార్థులు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ బ్యాంక్ చైర్మన్ దందోలు వెంకటేశ్వర్లురెడ్డి రాపూరు క్లస్టర్-3 ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకట రమణారెడ్డి, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పలువురు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# 5 షాపులను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో గల కేవీపీ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్సు, స్టోన్ హౌస్ పేట, షాపు నెం. 01, 02, 03, 04, 07లకు రెన్యువల్ అరియర్ అద్దె బకాయిలు చెల్లించవలసినదిగా పలు మార్లు నోటీసుల ద్వారా హెచ్చరించినను, అద్దె చెల్లించనందున కమీషనరు వై.ఓ. నందన్ ఆదేశముల ననుసరించి ఈ క్రింద షాపు నెం.1, 2, 3, 4, 7లను రెవెన్యూ అధికారులు గురువారం సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సీవీఎస్ కిరణ్, సచివాలయ పరిపాలన కార్యదర్శి శర్వనన్ కుమార్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆల శ్రీనివాసులు వాహనదారులను హెచ్చరించారు. గురువారం రాత్రి ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతిఒక్కరు లైసెన్సు కలిగి ఉండడంతోపాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించడంతోపాటు జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో భవనాల వద్ద పోలీసుల కార్డన్‌సెర్చ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఏపిటిడ్కో భవనాలసముదాయంలో గురువారం ఉదయం పోలీసులు భారీగా కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక డిఎస్పి పి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక సీఐ జి.గంగాధర్, 50మంది పోలీస్ సిబ్బంది పాల్గొని సముదాయంలో ఇంటింటా, పరిసరాల్లో, ఆవరణలో ముమ్మరంగా గాలింపు, తనిఖీలు నిర్వహించారు. నివాసితుల ఆధార్‌కార్డులను పరిశీలించి వ్యక్తిగత వివరాలను కూడా అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అనుమతులు లేని 19మోటార్ సైకిళ్ళను, 3ఆటోలను వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, మత్తుపదార్థాల రవాణా అరికట్టేందుకే ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఇక్కడ కనిపిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన అక్కడి ప్రజలకు సూచించారు. భద్రతలు గురించి, జాగ్రత్తల గురించి ఆయన ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాటి ప్రసాద్ హత్యపై ఎమ్మెల్యే సురేష్ ఆగ్రహం

- నేరస్తులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరిక
- బాధిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ
- హత్య ఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సురేష్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** గట్టుపల్లి చింతలపాలెంలో బుధవారం అతి దారుణంగా హత్యకు గురైన టీడీపీ నాయకుడు గొట్టిపాటి ప్రసాద్ నాయుడు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కావలి ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించగా, ఈ ఘటన తెలిసిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ అనూహ్య పరిస్థితిలో వారికి ధైర్యం చెబుతూ, న్యాయం కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ దారుణ హత్యకు బాధ్యులైన నేరస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టబోమని, వారికి కఠిన శిక్షలు పడేలా చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టం చేశారు. అనంతరం పోలీస్ అధికారుల సమక్షంలో, హత్య జరిగిన స్థలాన్ని వ్యక్తిగతంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానిక ప్రజలను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలు సేకరించారు. ఈ కేసులో నిజానిజాలు వెలికితీయడానికి, నేరగాళ్లను వెంటనే పట్టుకునేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ సంఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం అందేవరకు తమ సహాయం, సహకారం నిరంతరంగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ జలదంకి మండల కన్వీనర్ మునగాల తిరుమలరెడ్డి, సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు పులిగుంట మధుమోహన్‌రెడ్డి, జయ చంద్రా రెడ్డి, అప్పల నాయుడు, పూనూరు భాస్కర్ రెడ్డి,కంచర్ల వినోద్, ఉస్నం రవి, కడియాల వినోద్, బీజేపీ నాయకులు మురళి, పాల్గొన్నారు.

# తెల్లపాడులో ఎస్వి డిగ్రీకాలేజి సేవా శిబిరం

- ప్రత్యేకంగా వైద్యశిబిరం
- అవగాహనా సదస్సు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఎస్వి డిగ్రీకాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తెల్లపాడులో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం ప్రత్యేకంగా వైద్యశిబిరం నిర్వహించి ప్రజలకు వైద్యపరిక్షలు, వ్యాధులు, చికిత్సల గురించి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఏఎస్‌పేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.లక్ష్మీనరశింహ స్వామి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. టీకాలు గురించి కూడా ఆయన అవగాహన కల్పించారు. కమ్యూనిటి హెల్త్‌ఆఫీసర్ సీహెచ్ ఉమామహేశ్వరి, ఆశాకార్యకర్త ప్రజలకు బిపి, షుగర్ వైద్యపరిక్షలు నిర్వహించారు. కాలేజీ కరస్పాండెంట్ ఏ.నరశింహారెడ్డి పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ విజయభాస్కరరెడ్డి సారథ్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ టి.పెంచలయ్య ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు గ్రామంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. వీధులను, కాలువలను శుభ్రపరిచారు. కంపచెట్లను తొలగించారు. ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి తగిన అవగాహన కల్పించారు. విరివిగా అందరూ మొక్కలు నాటిపెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని వారు కోరారు. ఈసందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి, పెంచలయ్యలు మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే సామాజిక సేవా కార్యక్రమాలు అలవాటు చేసేందుకే ఈ సేవా కార్యక్రమాలు చేపడుతుంటామన్నారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యం కూడా స్వచ్ఛందసేవయేనని వారు పేర్కొన్నారు. వారంరోజుల పాటు తామంతా తెల్లపాడులో సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసాద్, రమేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల భవిష్యత్తుకు బంగారుబాటలు వేద్దాం : సీడీపీఓ







**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆడబిడ్డలకు అందరం అన్నివిధాలా సహకరించి వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేద్దామని ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓ పి.సునీలత పిలుపునిచ్చారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి జెడ్పిహైస్కూల్లో బేటీబచావో.. బేటీపడావో కార్యక్రమాన్ని ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత సిడిపివో, సూపర్‌వైజర్, విద్యార్థినిలు, అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో సిడిపివో సునీలత ప్రసంగిస్తూ ఆడబిడ్డలను శ్రద్ధగా చదివించాలని, ప్రభుత్వం అందించే ఫలాలను వారికిచేరేలా చూడాలని, విద్య, ఉద్యోగంలో వారికున్న అవకాశాలను, రిజర్వేషన్లను సక్రమంగా పొందేలా చూడాల్సి ఉందని, వారు ఉన్నత, నాణ్యమైన విద్యతో ఉజ్వల భవిష్యత్తు పొంది అన్నివిదాలా రాణించేందుకు ప్రాథమిక దశనుండే అందరం తమవంతుగా కృషి చేయాల్సి ఉందని ఆమె పేర్కొన్నారు. బాల్యవివాహాలు జరుగకుండేలా పర్యవేక్షించాలని, నిరోధించాలని, 18సంవత్సరాలోపు అమ్మాయిలకు బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యానేరమని, తగిన శిక్షలుంటాయని ఆమె పేర్కొంటూ ఈవిషయాలను ప్రజలందరికీ అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. ఆడబిడ్డలు అందరూ తప్పకుండా పాఠశాలల్లో చేరి విద్యాభ్యాసం కొనసాగించాలని, మధ్యలో బడిమానేసి డ్రాపవుట్లుగా మారవద్దని ఆమె సూచించారు. బేటీబచావో.. బేటీపడావో కార్యక్రమం నెలరోజులపాటు నిర్వహించి సమాజంలో అందరికీ బాల్యవివాహాలనిర్మూలన, బాలికల హక్కులు, వాటి పరిరక్షణ, వారి విద్య,ఉద్యోగాలకు ప్రభుత్వపరంగా ఉన్న అవకాశాలు గురించి అవగాహన కల్పిస్తామని సునీలత వెల్లడించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే టోల్‌ఫ్రీనెంబర్ 1098కు ఫోన్‌చేయాలని, బాల్యవివాహం చేస్తే ఏడాదిపాటు జైలుశిక్ష, లక్షరూపాయల జరిమానా ఉంటాయని సునీలత పేర్కొన్నారు. బాలికలు, విద్యార్థినిలు అంశాలన్నింటిపట్ల తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఆమె కోరారు. ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి అనేదే బేటీబచావో.. బేటీపడావో అని ఆమె పేర్కొన్నారు. భారతప్రభుత్వం ప్రారంభించిన పథకమని ఆమె తెలిపారు. లింగవివక్షను తగ్గించడం, బాల్యవివాహాలను నిరోధించడం, బాలికావిద్యను ప్రోత్సహించి పెంపొందించడం, మహిళా దీర్ఘకాలిక సాధికారత ఈ పథకం లక్ష్యమని సీడీపీఓ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్యంకోసమే పారిశుధ్యం, పచ్చదనం కార్యక్రమం






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంగానే ప్రభుత్వం పారిశుధ్యం, పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తుందని ఆత్మకూరు ఎంపీడీఓ రఫీఖాన్ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని సంఘబంధం అధ్యక్షులు, ఉపాధ్య క్షులు, పొదుపు మహిళలు, వివోఏలకు సుస్థిరఅబివృద్ధి లక్ష్యాల్లో ఐదవలక్ష్య మైన పరిశుభ్రమైన, పచ్చదనంగా ఉండే గ్రామం గురించి శిక్షణా కార్యక్ర మం నిర్వహించారు. ప్రతి గ్రామంలో పరిశ్శుభత, పచ్చదనం ఉండేందుకు వ్యక్తిగతపరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విరివిగా మొక్కలు నాటి పెంచాలని, అందుకుగాను శిక్షణ పొందిన వారు గ్రామాల్లో ప్రత్యేకం గా కృషి చేయాలని ఆయన సూచించారు. ఇళ్ళలో, ఇళ్ల చుట్టూరా, వీధుల్లో పరిశుభ్రంగా ఉండేలా అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, చెత్తాచెదా రాలను ఎక్కడబడితే అక్కడ వేయరాదని ఆయన పేర్కొంటూ ఈవిషయాల గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడివో సూచిం చారు. గ్రామంలో ప్రతి ఇంటినుండి తడిచెత్త, పొడిచెత్తలను వేరుచేసి ప్రతి మహిళ పంచాయతీ పారిశుధ్యసిబ్బందికి ఇచ్చేలా చూడాలన్నారు. సదరు చెత్తను సంపదతయారీకేంద్రాలకు తరలించి అక్కడ వర్మికంపోస్టు తయారు చేయడాన్ని గురించి వివరించాలని ఆయన సూచించారు. శిక్షణ పొందిన మహిళలు తమవంతుగా గ్రామాల్లో అందరికీ అవగాహన కల్పించి చైతన్య పరచాలని ఎంపీడీఓ కోరారు. ప్రధానంగా ఇంటింటా మహిళలకు అవగా హన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం హరి, కరటం పాడు పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ, సంఘబంధం అధ్యక్ష, ఉపాధ్యక్షులు, పొదుపులక్ష్మి మహిళలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతూ వ్యవసాయ కూలీ మృతి

**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని తొమ్మిదవ మైలు 11వ మైలు మధ్య కావలి– ఉదయగిరి రోడ్డు దాటుతూ ఉత్తరాఖండ్ కు చెందిన వ్యవసాయ కూలీ దూకి రామ్ రాయ్(48) గురువారం దుర్మరణం చెందారు. వేగంగా వచ్చిన గుర్తు తెలియని కారు ఢీకొని మృతి చెందినట్లుగా భావిస్తున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం నుంచి వరి నాట్లు వేసేందుకు పొట్ట చేత పట్టుకొని మండలానికి వస్తే మృత్యువు కబలించింది. రామ్ రాయ్ మృతితో దూకి సంఘటన స్థలంలో బంధువుల సహచరుల రోదనలు మిన్నంటాయి. జలదంకి ఎస్ఐ లతిపున్నిసా సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.



## 45వ డివిజన్‌లో కోటి సంతకాల సేకరణ




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని 45వ డివిజన్‌లో పూర్తిచేసిన 3600 కాపీలను గురువారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి అంద జేశారు. వైసీపీ జిల్లా అధికారప్రతినిధి, 45వ డివిజన్ ఇంచార్జ్ లినేతాజీ సుబ్బారెడ్డి డివిజన్ నేతలతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్ర మంలో సంతకాలు పూర్తి చేసిన 3600 కాపీలను పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుందని వారు చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. కూట మి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని.. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా భారీగా ముందుకొచ్చి సంతకాలు చేస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన పలువురు డివిజన్ నేతలను చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రత్నం, బాలయ్య, రమణ, ప్రసన్న, రమణి, మోహన్, బాలకృష్ణ, సునీల్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అధ్యక్షులను సన్మానించిన పోతుగంటి దంపతులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి మంచికంటి రామస్వామి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల వ్యవస్థాపకులైన మంచి కంటే రామస్వామిని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అనంతరం కావలి ఏఎంసీ మార్కెటింగ్ చైర్మన్ అలేఖ్య దంపతులు ఐఎంఏ అధ్యక్షులు అయిన మంచి కంటి రామస్వామిని వారి గృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అలేఖ్య దంపతులు మాట్లాడుతూ.. కావలి పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలో కూడా తను వైద్యసేవలోనే కాకుండా విద్యార్థులకు విద్యాదానం అందించిన గొప్ప వ్యక్తిని వారికి ఈ పదవి సరిగా కుదిరినదని ఆ పదవికి ఉన్న తేగల సమర్థుడని అన్ని అర్హతలు కలిగిన వ్యక్తికి పదవి రావడం ఎంతో సంతోషంగా ఉందని, తన సేవలు ఇంకా విస్తృతం చేయాలని కావలి పట్టణంలోని ఎన్నో సేవా కార్యక్రమాలు, పేద ప్రజలకు చేయూతని అందించిన వ్యక్తిని అంతేకాకుండా కరోనా కష్ట కాలంలో కావలి పట్టణ ప్రజలకు నేనున్నాను అంటూ భరోసా కల్పించి, ఎంతోమంది ప్రాణాలు నిలిపిన గొప్ప వ్యక్తి మంచికంటి రామస్వామి అని తెలిపారు. అటువంటి గొప్ప వ్యక్తికి పదవి రావడం, అలాగే రానున్న రోజుల్లో ఇంకా ఉన్నత పదవుల్లో ఉండి ప్రజలకు, అనారోగ్యంగా ఉన్న రోగులకు మంచి సర్వీసును అందించాలని అలేఖ్య దంపతులు కోరారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పోలీస్ స్టేషన్ అధికారులు గురువారం సముద్ర తీర ప్రాంతం వెంబడి గుర్తుతెలియని పురుషుడు (45) మృతదేహాన్ని కనుగొన్నారు. సముద్రంలో నుంచి కొట్టుకురాగా లభ్యం అయింది. స్థానిక ఎస్ఐ జేపీ శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలం చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు రికార్డు పరంగా నమోదు చేశారు. చేపల వేటకు నిమిత్తం సముద్రం లోకి వచ్చి పొరపాటున సముద్ర నీటి గర్భంలో పడి చనిపోయి ఉంటారా అనే అనుమానంతో దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోలీస్ కేసు నమోదు చేశామని అన్నారు.

# నారాయణలో స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం






## నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి

**నెల్లూరు బ్యూరో మేజర్‌న్యూస్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నామని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కు చెందిన విద్యార్థులకు నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ కాంటెస్ట్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. దిశా పేరుతో నారాయణ సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ సీజన్ సిక్స్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో అకాడమిక్స్‌తోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లీడర్షిప్ స్కిల్స్‌ను పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ సీజన్ 6 అనే ప్రోగ్రామ్‌ను 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల కోసంను నిర్వహించడం జరిగిందన్నారు. నారాయణలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, వారి నైపుణ్యాలను మెరుగు పరచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, వాటిలో మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సాఫ్ట్ స్కిల్స్ నిర్వహించే అత్యంత ప్రభావవంతమైన కార్యక్రమాలలో ఒకటనీ వివరించారు. ఏటీఎం రవి వర్మ మాట్లాడుతూ.. ఈ పోటీలో నెల్లూరు జోన్‌కు చెందిన 20 బ్రాంచ్‌ల విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. నేడు వివిధ దశలలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు తదుపరి రౌండ్లకు ఎంపికయ్యారనీ తెలిపారు. రెండు రోజులపాటు జరిగే గ్రాండ్ ఫైనల్‌లో మొత్తం 230మంది విద్యార్థులు పోటీలో పాల్గొంటారని. నేడు 110 మంది విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారని రేపు మరో 120 మంది విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరుస్తారని పేర్కొన్నారు.మొదట ఈ పోటీ బ్రాంచ్ స్థాయిలో నిర్వహించబడుతుందనీ, ఆ తర్వాత ఎంపికైన విద్యార్థులు జోనల్ ఫైనల్ రౌండ్కు ఎంపిక కాబడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని బ్రాంచ్ల ఏజీఎంలు, ఆర్ అండ్‌డి కోఆర్డినేటర్లు క్లస్టర్ ప్రిన్సిపాల్‌లు ప్రిన్సిపాల్ సాఫ్ట్ స్కిల్స్ విభాగాధిపతులు విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు.

# నారాయణలో ప్రారంభమైన ఎన్‌పీఎల్ పోటీలు





**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** రామలింగాపురంలోని నారాయణ కాన్సెప్ట్ స్కూల్లో గురువారం నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. హైస్కూల్ విద్యార్థులకు నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు క్రీడాజ్యోతిని వెలిగించి వందన సమర్పణ చేశారు. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సూచనల మేరకు విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడమే లీడ్ పోటీల లక్ష్యమన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు వివిధ క్రీడా పోటీల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రీడా పోటీలతో శారీరక దారుఢ్యం, మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంగళరావు, సోనీ, ఏవో శివ, పీఈటీలు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థుల నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# అయ్యప్ప స్వామి మండల పూజల మహాదీపారాధన, పడిపూజ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలో వేంచేసి ఉన్న వేదశాస్త్ర శ్రీ స్వామి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామికి కేరళ సాంప్రదాయ మండల పూజలు గురువారం వైభవంగా జరిగింది. ఉదయం అయ్యప్పస్వామి నిర్మాల్య దర్శనం, పాలాభిషేకం, మహాగణపతి హెూమం, స్వామి వారికి ఉషః పూజ, శ్రీ వేలి ఉత్సవం, కలశపూజ, నవకాభిషేకం, ఉచ్చ పూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం పూలంగి సేవ దర్శనం, మహా దీపారాధన, భగవతి సేవ, అత్తలపూజ, శ్రీవేలి ఉత్సవం, పడి కర్పూర దీపం, హరిహరాసనం, అయ్యప్ప స్వామి సేవలు కేరళ సాంప్రదాయంలో జరిగాయి. గురువారం మండల పూజకు, పవిత్ర పడిపూజ, అయ్యప్ప భక్తులకు అన్నదానం, రాత్రి బిక్ష కార్యక్రమాలకు బిర్దవోలు శ్రీకాంత్‌రెడ్డి రాధిక దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. శబరిమలై అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరిపే పవిత్ర పడిపూజను సింహపురి వేద శాస్త్ర అయ్యప్పకు నిర్వహించారు. కేరళ సాంప్రదాయ పుష్పాలంకరణతో అలంకరించిన పవిత్ర పడికి కలశారాధన పవిత్ర జలాలతో పడి అభిషేకం పుష్పాభిషేకం కర్పూర నీరాజనాలతో స్వామియే శరణం అయ్యప్ప శరణు ఘోషల మధ్య



కేరళ సాంప్రదాయ మంగళ వాద్యాల నడుమ అయ్యప్ప భజనలతో పవిత్ర పడిపూజను ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య పర్యవేక్షణలో జరిగాయి. కమిటీ సభ్యులు కత్తి మోహన్‌రావు, కేజీ శంకరన్, బొగ్గుల మురళీమోహన్ రెడ్డి, పావలా ప్రసాద్, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివ భక్తులు విశిష్ట పూజ

▶ జ్యోతిర్లింగాలకు విశేష పూజలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామం కేంద్రంగా దేవదాయ ధర్మదాయ శాఖ పరిధి కామాక్షి దేవి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయం వేదికగా గురువారం రాత్రి కైలాసనాథుడైన శివయ్యకు విశిష్ట పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశేష పుష్పాలంకరణతో పూజా వేదిక కళకళలాడింది. శివయ్య దీక్ష చేపట్టిన భక్తులు ఈ కార్యక్రమాన్ని చేశారు. స్థానిక శివ భక్తులు పట్నం నాగరాజు నేతృత్వంలో దాతలు, గ్రామస్తులు, శివ భక్తులు సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ దీక్ష చేపట్టిన భక్తులే కాకుండా అయ్యప్ప, భవాని, భవాని, గోవింద మాలలు ధరించిన దీక్షాపరులు విశిష్ట పూజకు హాజరై శివనామ స్మరణ చేశారు. భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పొన్న పూడి గురు స్వాములు హాజరై ఈ కార్యక్రమాన్ని సాగించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల మధ్య భజన జరిగింది. విచ్చేసిన భక్తులు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

# ప్రతి కార్యదర్శి తాగునీటి సరఫరా పరిశీలించాలి : ఈఈలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు వారాంతపు సమీక్షా సమావేశంలో భాగంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషగిరిరావు, రహంతూ జానీలు ఇంజనీరింగ్ విభాగంతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని డిమాండ్ పరిధిలోకి రాని కొళాయిలను గుర్తించి వాటిని రెగ్యులరైజ్ చేయించుటకు సిబ్బంది అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆదేశించారు. భవన యజమానులకు వర్క్ ఆర్డర్లు నోటీసులు జారీ చేసి, తద్వారా రుసుమును నగరపాలక సంస్థ ఖజానాకు చెల్లించు విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డిసెంబర్ నెల 13వ తేదీన జరగబోవు నేషనల్ లోక్ అదాలత్‌లో భాగంగా నగరపాలక సంస్థకు చెల్లించవలసిన కొళాయి పన్నులు భవన యజమానులకు నోటీసులు జారీ చేయమని ఈ సందర్భంగా కార్యదర్శులకు, ఫిట్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే అసిస్టెంట్ ఇంజనీర్ వారీగా నగరపాలక సంస్థ పరిధిలోని బోరువెల్స్ ఎన్ని ఉన్నాయి, ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని రిపేరు చేయించాలి వివరాలను అడిగి తెలుసుకొని సత్వర చర్యలు కొరకు వెంటనే కార్యాచరణ రూపొందించవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ప్రతి కార్యదర్శి వారి సచివాలయ పరిధిలోని మంచినీటి సరఫరా నాణ్యత పరిశీలించి వాటి వివరాలను ఏరోజుకారోజు రికార్డులో పొందుపరిచి అధికారులకు, కార్యాలయంకు రిపోర్టులు సమర్పించవలసినదిగా ఆదేశించారు. మున్సిపల్ మినిస్టర్ నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వార్డు, ప్రతి రోడ్డులో ఇరువైపులా 15 అడుగులకి ఒక మొక్క చొప్పున అన్ని వార్డులకు కూడా చెట్లు నాటాలని పచ్చదనం పెంచాలని తెలిపారు. ఇందులో భాగంగా మొదటగా 9, 16, 14, 39, 54 వార్డులలో మొక్కలు నాటాలని, 15 రోజుల్లోపు ఈ కార్యక్రమం పూర్తవ్వాలని మంత్రి ఆదేశించారని తెలిపారు. అందుకని ఈరోజు ఇంజనీరింగ్ విభాగంలోని సమీక్షలో సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు రోడ్డు వారీగా మొక్కల సంఖ్యను సర్వే చేసి తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ నరసింహారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌ని కలిసిన బీజేపీ నేత



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఎండి అరుణ్ బాబు హౌసింగ్ ఆఫీసుకు వచ్చారు. హౌసింగ్ నిర్మాణాలపై ఉద్యమ బీజేపీ నేత రమేష్ వినతిపత్రం సమర్పించారు. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాలలో తలెత్తిన సమస్యలు. అధికారుల వ్యవహరించిన తీరు. అసంపూర్ణ గృహాలతో లబ్ధిదారుల అవస్థలు. కేవలం నెల్లూరు జిల్లాలో మాత్రమే గృహనిర్మాణ కార్యక్రమాన్ని ఆపేయడం వలన బెన్ఫిషర్స్ జరిగిన నష్టాలను. పెద్ద మేస్త్రులుగా పేర్కొనబడుతున్న కాంట్రాక్టర్ సమస్యలు పలు అంశాలపై 20 నిమిషాలపాటు వివరించి వినతిపత్రం అందించారు. నెల్లూరు జిల్లాలో గృహ నిర్మాణాల ప్రగతి తీసుకురావాలని ఎండికి బీజేపీ ప్రతినిధిగా విజ్ఞప్తి చేశారు.